తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
08 జూలై 2024
పేజీలు : 08



# కష్టాల్లో పాలుపంచుకుంటూ..

# కన్నీళ్లను తుడుస్తూ..







## 'జయశంకర్ ఫౌండేషన్' సేవలు అద్భుతం..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** రెక్కాడితేనే గాని డొక్కాడని పరిస్థితులలో దురదృష్టం వెంటాడి ఏదైనా అపాయం సంభవిస్తే ఆ కుటుంబం పరిస్థితి ఏంటి.. పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులలో ఆ కుటుంబ పెద్దకు ఏదైనా జబ్బు వస్తే ఆ కుటుంబ పరిస్థితి ఏంటి, వారి పిల్లల పోషణ పరిస్థితి ఏంటి.. సమాజంలో రకరకాల సమస్యల వల్ల కొన్ని కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి.. సమాజంలో ఉన్న పేదరికం, ఆకలికేకలు, ఆర్థిక కష్ట, నష్టాల మధ్య కొట్టుమిట్టాడుతున్న జనం బాధలు, కనీసం ఆఖరి మజిలీకి కూడా కార్యక్రమాలను నిర్వహించలేని పరిస్థితులను చూసి పుట్టిందే 'ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్'.. జయశంకర్ సారు పేరు పెట్టుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2018లో కేవలం 20మందితో మొదలైన ఫౌండేషన్ సేవలు, ప్రస్తుతం 500మందితో జిల్లా వ్యాప్తంగా సేవలను విస్తరింపజేసి అందరి ప్రశంసలు పొందుతున్నారు.. కష్టాల్లో ఉన్న పేద ప్రజల పక్షాన చేరి తామున్నామన్న ధైర్యాన్ని నూరి పోస్తున్నారు.. అర్ధాకలితో అలమటిస్తున్న వారికి కడుపునిండా అన్నం పెడుతున్నారు. ఎక్కడ సమస్యలుంటే అక్కడ వాలుతున్నారు.. కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటున్నారు.. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ అనతి కాలంలోనే ఎనలేని సేవలు చేసి జిల్లాలో మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించుకుంది.. ఈ ఘనత సాధించిన ఫౌండేషన్ ది ఎన్నో ఒడిదుడుకుల మధ్య, కష్ట నిష్టూరాల కోర్చి స్థాపించి సేవలు చేస్తూ పేద ప్రజల మన్ననలు పొందడం విశేషంగా చెప్పుకుంటున్నారు..

పేదలకు కొండంత అండగా నిలుస్తున్న ఫౌండేషన్..

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న తో పాటు పోశాల రాంబాబు, కొత్తపెల్లి రాజు, చెన్న మధు మిగతా 2లో..

- ఆకలితో ఉన్న వాళ్లకు అన్నం పెడుతూ.. ఆపదలో ఉన్న వారికి చేయూతనందిస్తున్నరు..
- కష్టాల్లో ఉన్న వారిని ఆపద్బాంధవుల్లా ఆదుకుంటున్నరు..
- ఆదర్శనీయమైన సేవలతో అబ్బుర పరుస్తున్నరు..
- విస్తరిస్తున్న 'ఫౌండేషన్' సేవలు..
- అందరి నోట ప్రశంసలు అందుకుంటున్న సభ్యులు..

## తెలుగు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- కేంద్రం విభజన హామీలను నెరవేర్చాలి..
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి..



**భీమదేవరపల్లి, జూలై 07(జనం సాక్షి) :** తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగులో ఉన్న అన్ని సమస్యలకు ముఖ్యమంత్రుల సమావేశం శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హనుమకొండ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఆదివారం బీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఉట్కూరి రాములు ఆదరి శ్రీనివాస్, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా పెండింగులో మిగతా 3లో..

# పానీపూరీ.. చలో యమపురి!



## మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్వార్థపరులు

- కల్తీ వ్యాపారాలు ఒకవైపు... ప్రాణానంతక రసాయనాలు మరోవైపు
- మనుషుల ప్రాణాలు గాల్లోకి!
- ఇంత జరుగుతున్నా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలెక్కడ!?
- ప్రాణంతకమని తెలిసీ నిషేధం పై మీనమేషాలు లెక్కిస్తున్నారా!?

**బయ్యారం,జూలై 7(జనంసాక్షి):** రోజు రోజుకి సగటు మనిషికి శుభ్రమైన ఆహారం కరువైతుందనే చెప్పాలి.ఆహార శుభ్రత సంగతి అంటుంచుతే ఆహారానికి భద్రత కరువైంది.కొందరు స్వార్ధ పరుల లాభాపేక్షతో కల్తీ ఆహారమే కాకుండా ప్రాణాంతక రసాయనాలను వినియోగిస్తుండడంతో మనుషుల ఆరోగ్యం ఆగమ్యగోచారంగా మారింది.

ఇటీవల కర్ణాటక ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో ఆందోళనకర విషయాలను గుర్తించారు.చాలా పానీపూరీ నమూనాల్లో సాస్, స్వీట్ చిల్లీ పౌడర్లలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్టు గుర్తించారు. తాజాగా ఈ విషయాన్ని నేషనల్ మీడియా ప్రముఖంగా ప్రచురించింది. ఫుడ్ లవర్స్‌కి వరుసగా బ్యాడ్ న్యూస్ వినిపిస్తున్నాయి.మొన్న గోబీ మంచూరియా, నిన్న పీచుమిఠాయిపై బెంగళూరులో నిషేధం విధించారు. ఇప్పుడు అదే జాబితాలోకి మరో ఫుడ్ ఐటమ్ చేరబోతోంది. ఫుడ్ లవర్స్ టైమ్ పాస్ కోసమో.. లేక ఇష్టం కోద్దో సాయంత్రం కాగానే అలా బయటకు వెళ్లి పానీ పూరీ లాగించేస్తుంటారు. తోడా పానీ దాలో భయ్యా... తోడా ప్యాజ్ దాలో భయ్యా.. అంటూ కొసరి కొసరి అడిగి మరీ లాగించేస్తుంటారు. ఇలా రోజూ తినేవారు లేకపోలేదు. అయితే, ఇప్పుడు పానీపూరీయే ప్రాణాంతకంగా మారింది.

పానీ పూరీ తయారీ దారుణంగా ఉంటోందని తేలింది. దీని తయారీలో కృత్రిమ రంగులు వాడుతున్నారని పలుచోట్ల గుర్తించారు. గోబీ మంచూరియా, షుగర్ క్యాండీ, చికెన్, ఫిష్, అలాగే కొన్ని వెజ్ ఫాస్ట్‌ఫుడ్ ఐటమ్స్ ఆకర్షణీయంగా కనిపించేందుకు ఆహారంలో సింథటిక్ కలర్స్ కలుపుతున్నారు. ఈ కృత్రిమ రంగులను ఫుడ్‌లో కలపడంపై ఎప్పటి నుంచో ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి.

దీనిపై దృష్టిపెట్టిన కర్ణాటక ఆహార భద్రత విభాగం అధికారులు.. ఇటీవల పలు దుకాణాలపై దాడులు చేశారు. రాజధాని బెంగళూరు సహా 79 చోట్ల తనిఖీలు చేసి శాంపిళ్లు సేకరించారు. ఈ తనిఖీల్లో కర్ణ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆందోళనకర విషయాలను గుర్తించారు. చాలా పానీపూరీ నమూనాల్లో సాస్, స్వీట్ చిల్లీ మిగతా 2లో..

# కష్టాల్లో పాలుపంచుకుంటూ.. కన్నీళ్లు తుడుస్తూ..

మరికొంత మంది సభ్యులు సేవే పరమావధిగా అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల ఆకలి తీర్చుతూ, ఆర్థిక చేయూతనందిస్తూ, దహన సంస్కారాల కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదలకు కొండంత అండగా నిలుస్తున్నారు. ఫౌండేషన్ ను వ్యవస్థాపకులు 2018 లో స్థాపించి ఆరేండ్లలో మెరుగైన సేవలు అందించి మంచి పేరుప్రఖ్యాతులు సంపాదిస్తూ, ముందుకు సాగుతున్నారు. ఫౌండేషన్ స్థాపించిన నాటినుండి ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ మొదలుకుని హెల్త్ క్యాంపులు, కంటి ఆపరేషన్లు, వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ, పేదలకు నిత్యవసరాల పంపిణీ, వరద బాధితులకు అండగా నిలిచి, సపర్యలు చేసి సేవ చేయడంలో భేష్ అనిపించుకుంటున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం, క్రీడాకారులకు ప్రోత్సాహకంగా టీషర్టులు పంపిణీ చేయడం, చదువు మానేసిన విద్యార్థులకు ఫీజులు చెల్లించి, ఓపెన్ టెన్త్ పరీక్షలు వ్రాయించడం, మృతుల కుటుంబాలకు, హాస్పిటల్ బాధితులకు ఆర్థికసాయం అందించడం, పేదలకు బట్టలు, నిత్యవసర సరుకులు అందించడం లాంటి అనేక కార్యక్రమాలను చేపడుతుండడం పట్ల జయశంకర్ ఫౌండేషన్ సభ్యులపై ప్రశంసల వర్షం కురుస్తుంది.

**ప్రజా సేవలో తరిస్తున్న ఫౌండేషన్..**

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ నిత్యం ప్రజాసేవలో తరిస్తుంది. ఫౌండేషన్ చేస్తున్న సేవల్లో కొన్నింటిని పరిశీలించి చూస్తే.. భూపాలపల్లిలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, వారి కుటుంబసభ్యులకు ఈ ఫౌండేషన్ ప్రతిరోజు ఉచిత భోజనం అందిస్తూ, ఆకలి బాధలు తీరుస్తుంది. భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో



పొదిల సారక్క అనారోగ్యంతో మృతిచెందగా, దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని పరిస్థితిలో రూ. 5,000లు ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. చెల్పూర్ కు చెందిన శ్రీనాథ్ అనే నిరుపేద అబ్బాయి బైక్ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలి మెదడులో రక్తం గడ్డ కట్టగా వారి కుటుంబ పరిస్థితి చూసి చలించిపోయి రూ.10,000లు ఆర్థికసాయం అందించి, ధైర్యం చెప్పారు.. జిల్లాలో కంటి సమస్యలున్న సుమారు100 మందిని సొంత ఖర్చులతో రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి కరీంనగర్ లోని కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి ఆదర్శంగా నిలిచారు. మహాదేవపూర్ మండలకేంద్రానికి చెందిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో చదువు మానేసి పనులకు వెళ్తుండగా, వారికి ఓపెన్ టెన్త్ ఎగ్జామ్ ఫీజులు చెల్లించి పరీక్షలు రాసేలా చేసి ఆదుకున్నారు. పలిమెల మండలంలోని గొట్టేగూడెం లోని నిరుపేద ఆదివాసీల పరిస్థితి చూసి తిండికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో ప్రతి కుటుంబానికి బియ్యం బస్తాలు, నిత్యవసర సరుకులు, బట్టలు పంపిణీ చేసి ఆదుకున్నారు. గత ఏడాది మోరంచపల్లిలో వరదలు బీభత్సం సృష్టిస్తే బాధితులకు పదిరోజుల పాటు, బోజనాలు, టిఫిన్లు అందించి విశేష సేవలు అందించారు.. ఇంకా నిరుద్యోగులకు కంప్యూటర్ కోచింగ్ లు, వినికిడి లోపం ఉన్న వారికి చెవిటి మిషన్స్ అందించడంతో పాటు ఆర్థికసాయం అందించడం, పండుగలకు పేదల ఇళ్లకు చికెన్, వంట సరుకులు పంపించడం, ఆర్థిక పరిస్థితి బాగా లేని వాళ్లకు ధైర్యం చెప్పి ఆర్థిక భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు.. ఇలాంటివి అనేక రకాల సేవలు అందిస్తూ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న జయశంకర్ ఫౌండేషన్ ను అందరూ అభినందిస్తున్నారు. ఇలాంటి మంచి పనులు చేసే వారిని మనము అభినందిద్దాం..

**తొందరలో అంబులెన్స్ వాహనం కొనుగోలు: చైర్మన్ మారుతి**



పేదలకు సరైన సమయంలో వైద్యం అందడం లేదని భావించి అంబులెన్స్ వాహనం కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి 'జనంసాక్షి' కి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ యాక్సిడెంట్లు జరిగినా, అనారోగ్యంతో ఉన్న నిరుపేదలు హాస్పిటల్ కు అత్యవసర నిమిత్తం వెళ్లాలన్నా ఒక్కోసారి 108 వాహనాలు అందుబాటులో ఉండడం లేదని, దీంతో సకాలంలో చికిత్స పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఇలాంటి పరిస్థితి రాకూడదని భావించి అంబులెన్స్ వాహనం తొందరలోనే కొనుగోలు చేసి పేదలకు అందుబాటులో ఉంచుతామని చైర్మన్ మారుతి వివరించారు. అంచెలంచెలుగా విస్తరించి పేదలకు మెరుగైన సేవలు అందించడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ సారయ్యకు ఆహ్వానం



**స్టేషన్ ఘన్పూర్, జులై 06 (జనం సాక్షి) :** హనుమకొండలోని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నివాసంలో శనివారం స్టేషన్ ఘన్పూర్ రజక సంఘం నాయకులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను మర్యాద పూర్వంగా కలిశారు. ఈనెల11వతేదీన నిర్వహించు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాల ని బసవరాజ్ సారయ్యకు స్టేషన్ఘన్పూర్ గ్రామ రజక సంఘంనాయకులు ఆహ్వానపత్రిక అందజేసి తప్పకుండా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకు లు పొన్న శ్రీనివాస్,పొన్న రవి,పొన్న బిక్షపతి,పొన్న రమేష్, పొన్న సత్యనారాయణ, రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## మూడు బాలు చౌహన్‌కు సన్మానం



**డోర్నకల్/సీరోల్, జులై 7 (జనం సాక్షి) :** సిరోల్ మండలం ఉమ్మడి గ్రామం తాళ్లసంకీస కు చెందిన ప్రముఖ న్యాయవాది మూడ్ బాలుచౌహన్ కాకతీయ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన శుభ సందర్భంగా బొకే ఇచ్చి శాలువాతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు గుగులోతు రవినాయక్, యూత్ రాష్ట్ర నాయకులు, కొత్తూరు సి గ్రామ మాజీ సర్పంచ్ యానాల గంగాధర్ రెడ్డి,కురవి మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్, సీనియర్ జర్నలిస్టు రామునాయక్, సముద్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ కు మంత్రి పదవి ఇవ్వాలి

- **కుర్మ సంఘం జిల్లా కార్యదర్శి చిర్రం రమేష్**



**బెల్లంపల్లి, జులై 7, (జనంసాక్షి) :** మాజీ మంత్రి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికే మంత్రి పదవి ఇవ్వాలని కుర్మ సంఘం జిల్లా కార్యదర్శి చిర్రం రమేష్ కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేలలో మంత్రిగా పని చేసిన అనుభవం కేవలం గడ్డం వినోద్ వెంకటస్వామికి మాత్రమే ఉందని అన్నారు. మృధుస్వభావి, స్నేహశీలి, అజాత శత్రువు అయిన గడ్డం వినోద్ వెంకటస్వామికి ఇస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, పార్టీ బలోపేతం కోసం అయిన గడ్డం వినోద్ వెంకటస్వామికే మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఆయన డిమాండ్ చేశారు. నిస్వార్ధ ప్రజా నాయకుడు, అభివృద్దే ధ్యేయంగా పనిచేసే గడ్డం వినోద్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పానీపూరి.. చలో యమపురి!

పౌడర్లలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్టు గుర్తించారు. తాజాగా ఈ విషయాన్ని నేషనల్ మీడియా ప్రముఖంగా ప్రచురించింది. కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సేకరించిన అనేక శాంపిళ్లలో సన్సెట్ యెల్లో, బ్రిలియంట్ బ్లూ, కార్మోసిన్ రంగులు ఉన్నట్టు ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చారు. అలాగే, బెంగళూరులో సేకరించిన 49 శాంపిళ్లకు గాను 19 శాంపిళ్లలో సింథటిక్ రంగులు ఉన్నట్టు గుర్తించారు.ఈ నేపథ్యంలో పానీపూరీ తయారీలో కృత్రిమ రంగులతో తయారుచేసే సాస్లు, స్వీట్ చిల్లీ పౌడర్లపై నిషేధం విధించే యోచనలో కర్ణాటక ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల గోబీ మంచూరియా, కబాబ్‌లలాంటి ఆహార పదార్థాల తయారీలో కృత్రిమ రంగుల వాడకాన్ని నిషేధిస్తూ కర్ణాటక ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీచేసింది. హోటళ్లు, రెస్టారెంట్లలో నిబంధనలు అతిక్రమించి హానికరమైన ఫుడ్ కలర్స్ వినియోగిస్తే రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ రావు హెచ్చరించారు. అలాగే, 7 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. కాగా, కృత్రిమ రంగులు కలిపిన ఆహారం తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. ఫుడ్ కలర్స్ కలిసిన ఆహారం తీసుకున్న పిల్లల ఆరోగ్యంపై అయితే తీవ్రమైన ప్రభావం పడుతుంది. చిన్న పిల్లలు హైపర్ యాక్టివిటీతో పాటుగా ఆటిజం బారినపడే ప్రమాదం ఉంది. చిరాకు, డిప్రెసన్, మానసిక ఆందోళనలు పెరగడంతో పాటు అలర్జీలు వచ్చే అవకాశాలున్నాయి.ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో పానీపూరి పై ఎలాంటి నియంత్రణ లేకపోవడం హాస్యాస్పదం. కనీసం జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ గడిచిన రెండేళ్లలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల పైగానీ, హోటల్స్ పై గానీ, ఇతర తినుబండారాలకు సంబంధించిన దుకాణాలపై ఎలాంటి తనిఖీలు చేయకపోవడం గమనార్హం.

## నిరుపేద కుటుంబానికి ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, జులై 7, (జనంసాక్షి ):** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం సుభద్ర కాలనీకి చెందిన అబ్దుల్ ఆరిఫ్ కు రెండున్నర లక్షల ఎల్ఓసీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అందజేశారు. అబ్దుల్ ఆరిఫ్ బీఫ్ రంటల్ క్రినియల్ డిఫెక్ట్ వ్యాధితో బోన్ ఫ్లఅప్ రిప్లాంట్ చేయవలసి వచ్చింది. దానికి చాలా ఖర్చు అవుతుందని నిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు చెప్పారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈస దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తన పెద్ద మనసు తో 250000 ఎల్ఓసీ చెక్కును ఇప్పించడంతో తదుపరి వైద్య పరీక్షలు వైద్య చికిత్సలు చేయాల్సిందిగా వారికి సూచించారు. కుటుంబ సభ్యులు మరియు సుభద్ర కాలనీ వాసులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, జులై 7, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మ ఒడి ఎన్జిఒ అన్నదాత ప్రాజెక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మఒడి ప్రాజెక్టు మేనేజర్ హన్మాండ్ల మధుకర్ మాట్లాడుతూ సముద్రాల వరుణ్ జ్ఞాపకర్తం నాన్నమ్మ లక్ష్మి, అమ్మానాన్న సముద్రాల కరుణాకర్ – అరుణ, అన్నయ్య చరణ్ కుమార్, బాబాయ్ పిన్ని శ్రీకర్ భాగ్య, అమ్మమ్మ తాతయ్య రాచపల్లి కొమురయ్య లక్ష్మి పూర్తి సహాకారంతో అన్నదానం చేయడం జరిగిందన్నారు. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రాచపల్లి రవి, కొత్తూరి రాజ్ కుమార్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, గన్నెవరం తిరుమల చారి, ఎండీ ఎజాజ్ పాషా, ఎండీ యూసుఫ్, ఎండీ ముస్తఫా, చందుపట్ల లింగమూర్తి, ఎండీ అలీ భాయ్, అబ్దుల్ రహీమ్, ఎండీ అసిఫ్, బోయ సాగర్ పాల్గొన్నారు.



# కురవిలో 18న సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు

- **సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



**డోర్నకల్/కురవి, జులై 7 (జనం సాక్షి) :** సిపిఐ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఈనెల 18న కొరవి మండల కేంద్రంలో మహబూబాబాద్ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ కురవి మండల కౌన్సిల్ సమావేశం తురక రమేష్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన గావిస్తున్న బిజెపి మతతత్వ విధానాలతో,విద్వేషపూరిత, విభజన రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలతో జాతి సంపదను కొద్దిమంది వ్యక్తులకు దోచిపెడుతుందని విమర్శించారు.రాజ్యాంగ సంస్థలైన ఈడి సిబిఐ లాంటి సంస్థలను ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయడానికి ఉసిగొలుపుతూ, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతుందని,రాజ్యాంగ మూల సూత్రాలకు విఘాతం కలిగించడాన్ని నిరసిస్తూ రాబోయే రోజులలో సిపిఐ పార్టీని మరింత బలవపేతం చేయడానికి, క్షేత్రస్థాయిలో ప్రజలను ప్రజా ఉద్యమాలకు సమీకరించడానికి కురవిలో పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని వీటి విజయవంతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న,దూది కట్ల సారయ్య,రవి, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, కొనతం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయునికి సన్మానం



**చిట్యాల జూలై 7 (జనంసాక్షి) :** 28 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగంలో ఎంతో క్రమశిక్షణ తో ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన మండల కేంద్రం రామ్ నగర్ కాలనీ కి చెందిన పాముకుంట్ల తిరుపతయ్య కి ఆదివారం గ్రామ పుర ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర కార్యదర్శి పుల్ల మల్లయ్య, మాజీ ఎంపిటిసి కట్కూరి పద్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో కట్కూరి నర్సయ్య, ఆరెపల్లి అంకుస్,ఆరెపల్లి మల్లయ్య,ఆరెపల్లి నర్సింహారములు, ఏకు కిషన్, జన్నె యుగేందర్, ముత్యాల మొగిలి, కట్కూరి మొగిలి, చింతల సాంబయ్య, శృంగారపు రంగాచారి, బిక్షపతి, శిలపాక రాజేందర్, శనిగరపు మహేష్ సరిగమ్ముల రాజేందర్, గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల రవి, మాసు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు మున్నూరు కాపు జర్నలిస్టుల ఘన సన్మానం



**నర్సంపేట, జూలై 7 (జనం సాక్షి) :** నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా మున్నూరు కాపు ముద్దుబిడ్డ పాలాయి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎంపిక కావడం పట్ల నర్సంపేట మున్నూరు కాపు జర్నలిస్టులు ఆదివారం ఘనంగా సన్మానించారు. నర్సంపేట పట్టణంలో మున్నూరు కాపు జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట రైతు బిడ్డలకు, పుర జనులకు చేదోడుగా ఉంటూ ఎల్లవేళలా అండగా ఉంటూ సేవలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శీలం రమేష్ జనం సాక్షి నర్సంపేట, గంధ్రాతి రమేష్ సాక్షి రిపోర్టర్ ఖానాపురం, నూకల వీరభద్రం నమస్తే తెలంగాణ ఖానాపురం, రాగం నరేందర్ న్యూస్ నవ్. నర్సంపేట, గాండ్ల ప్రదీప్ హెచ్ ఎం టీవీ నర్సంపేట, ఉప్పా వెంకన్న తెలంగాణా కేసరి ఖానాపురం, హరిబాబు ఆంధ్రజ్యోతి గంగారం తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 సీత్ల పండుగను జరుపుకుందాం

- **సేవలాల్ సేన నియోజకవర్గం నాయకులు భూక్యా నరేష్ నాయక్**



**డోర్నకల్/కురవి, జులై 7(జనం సాక్షి) :** గోర్ బంజారాల పవిత్రమైన మొట్టమొదటి పండుగ శిత్ల పండుగను ఒకేసారి నిర్వహించాలని సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ నాయకులు భూక్య నరేష్ నాయక్ అన్నారు. గత పది సంవత్సరాలుగా సేవాలాల్ సేన మరియు కుల పెద్దలు అన్ని సంఘాలను కలుపుకొని ,పెద్ద పూసల కార్తె మొదటి మంగళవారం రోజున అందరం ఒకేసారి జరుపుకొని జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు .ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటాము అలాగే ఈ సంవత్సరం కూడా కుల పెద్దలు ప్రజాప్రతినిధులు అన్ని సంఘాల నాయకులు గోరు బంజారా ప్రజలందరూ కూడా తమ తమ తండాల్లో అందరికీ విషయాన్ని తెలియజేసి అందరం ఒకేసారి జరుపుకునే లాగా బాధ్యత వహించాలని ,అలా నిర్వహిస్తే ప్రభుత్వం నుంచి గుర్తింపు సెలవు కోరే అవకాశం ఉన్నదని అందరూ ఒకేసారి నిర్వహించాలని అన్నారు. పశు సంపద బాగుండాలని పంటలు బాగా పండాలని, వర్షాలు నిండుగా కురవాలని ,పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా కాపాడాలని, ఏడుగురు వనదేవతలను ప్రతిష్ఠించి కొలిచే పవిత్రమైన పండుగ శిత్లా పండుగని అన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**మంగపేట జూలై 07(జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను అలాగే మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎంపెల్లి మల్లేష్ మాదిగ. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లంజపెల్లి పెద్ద శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నప్పుడు 1994 వ సంవత్సరంలో నెల్లూరు జిల్లా ఈదురుమడి గ్రామంలో 20 మంది యువకులతో వారు ఎమ్మార్పీఎస్ ను స్థాపించారు. మందకృష్ణ మాదిగ మాదిగల ఐక్యత కోసం ఎస్సీ వర్గీకరణ సాధనకై విస్తృతంగా పోరాటం చేశారని వారి సేవలు జాతికి ఎనలేనివని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల ఇన్చార్జి గుగ్గిళ్ల సురేష్ మాదిగ,సీనియర్ నాయకుడు లంజపెల్లి రవి మాదిగ,వాళ్ళేపోగు రాము మాదిగ,వాళ్ళేపోగు కిషోర్ మాదిగ తదితరులు పాలుగోన్నారు.

# జిల్లా, మండల పరిషత్ మాజీ సభ్యులకు వీడ్కోలు



**పాలకుర్తి జులై 07 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా, పర్వతగిరి మండల కేంద్రంలోని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతుల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం, వర్ధన్నపేట నియోజకవర్గంలకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన జడ్పీటీసీలు, ఎంపీపీలు, జడ్పీ కో ఆప్షన్ మెంబెర్లు,వైస్ ఎంపీపీ లు,ఎంపీటీసీ లు,మండల కో ఆప్షన్ మెంబెర్ ల ఐదు సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా ఈ రోజు పర్వతగిరి మండలంలోని వారి ఇంటి వద్ద ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి వారిని సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగానే పాలకుర్తి మండల మాజీ జడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కరి శ్రీనివాసరావు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను, దేవరుప్పుల మండల జెడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్ రాంరెడ్డి దంపతులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషా దయాకర్ రావు దంపతులు ఘనంగా సన్మానించారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**మహదేవ పూర్ జూలై 7 (జనం సాక్షి) :** కాలేశ్వరం ఎస్సై చక్రపాణి ఎఎస్ఐ రాజేశం .టి ఎస్ ఎస్ పి ఫోర్స్ ఆధ్వర్యంలో కాలేశ్వరం లో అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి నూతన చట్టాలు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కాలేశ్వరం గ్రామంలోని బస్టాండ్ పరిసరాల ప్రాంతంలో షాపింగ్ సమీపంలోనూ టెంపుల్ ఏరియాలో గల చుట్టుప్రక్కల రాత్రింబగళ్లు సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ హనుమానితులను గుర్తించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలేశ్వరం నుండి పలుగుల రోడ్డుపై నిలిచి ఉన్న లారీ డ్రైవర్లతో సమావేశము ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేయవద్దని ఇసుకలారిలను రోడ్డుపై నిల్పరాదని పార్కింగ్ క్రమబద్ధంగా పెట్టుకోవాలని లారి డ్రైవర్లకు ఇసుకక్వారీల నిర్వాహకుల తోటి మాట్లాడడం జరిగిందన్నారు. అంతర్ రాష్ట్ర వంతెన వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించి హనుమానితులను వివరించడం వాహనాల దృవపత్రాలను పరిశీలించి అనుమానితులను వివరాలను అడిగి తెలుసుకుని వదిలిపెట్టారు.

## వరంగల్ జిల్లా ఆరెపల్లెలో ఘనంగా బీరన్న బోనాలు

**వరంగల్ ఈస్ట్, జులై 07 (జనం సాక్షి) :** ఆశడమాసం ఆరంభం కావడంతో తొలిబోనం సమర్పించిన ఆరెపల్లి గ్రామస్తులు.ఆశడమాసం మొదటి ఆదివారం తొలి బోనం బీరన్న దేవుడికి సమర్పించడం ఆరెపల్లి ప్రత్యేకత..ఉమ్మడి వరంగల్ జిల్లాలో శ్రావణమాసంలో బోనలు చేయడం అనవయితీ కానీ ఒక్క ఆరెపల్లిలో మాత్రం కుర్మగోళ్ళ కులస్తులు ఆశడమాసంలో తోలి బోనం సమర్పిస్తారు. డోలు వాయిద్యాలతో బోనం ఎత్తుకొని భారీగా తరలివచ్చిన మహిళలు బీరన్నదేవుడికి ఇష్టమైన వాయిద్యాలతో, డప్పు చెప్పుళ్లతో వినూత్న నృత్యాల మధ్య బోనాల జాతర ఘనంగా కొనసాగింది



## తెలుగు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

ఉన్న తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకుని సమావేశం కావడం హర్షనీయమని, ఇప్పటికైనా పూర్తి స్థాయిలో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన భాద్యత కేంద్రప్రభుత్వం పై ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, యువతకు ఉపాధికి భారీ పరిశ్రమలు లాంటి హామీలు అమలు చేయాలన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, బొగ్గు గనులను ప్రైవేటు పరం చేయబోమని ఎన్నికల ముందు చెప్పి నేడు టెండర్ లు పిలుస్తున్నారని అన్నారు. రైతు భరోసా పై ముఖ్యమంత్రి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని, కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని సూచించారు. అలాగే రైతు రుణమాఫీ, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ ఇవ్వాలని అన్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు కావస్తున్న సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## అన్నారం మాజీ ఎంపీటీసీ దుర్గయ్య ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మహదేవపూర్ జూలై 7 (జనంసాక్షి)** అన్నారం మాజీఎంపీటీసీ మంచి నీళ్ల దుర్గయ్య 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం రోజున అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ఎంపిటిసి మంచి నీళ్ల దుర్గయ్యను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలు మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో పార్టీకి విధేయుడుగా సేవలు అమోఘం పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకున్న అన్నారం పదవికి విరమణ తప్ప ప్రజాసేవకు అంకిత భావంతో మంత్రి శ్రీధర్ బాబు గీసిన గీత జవదాటకుండా కాంగ్రెస్ పార్టీలో ఒక నియమా నిబద్ధతతో పని చేయడం జరిగింది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేమునూరి రమ.శేఖర్ సీనియర్ నాయకులు బండం రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా కార్యదర్శి పర్సవేణి నాగేష్ యాదవ్,కారోబార్ రవీందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ దునే సమ్మయ్య,ఆకుదారి మల్లేష్ అఖిలపక్షనాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## SI శ్రీరాముల శ్రీనివాస్ గారిది ముమ్మాటికీ కుల దురంకార హత్యనే

### ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్



**కాటారం జులై7జనంసాక్షి** కాటారంలో పత్రికా విలేక రుల సమావేశంలో ఉత్తర తెలం గాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై గారు మరణించడం చాలా బాధా కరం, వారి ఆత్మహత్యకు కారణమైన జితేందర్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బందిని కఠినంగా శిక్షించాలని .విధుల నుండి తొలగించాలని, శ్రీరాముల శ్రీనివాస్ గారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం మరియు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఉత్తర తెలంగాణ మాల మహానాడు డిమాండ్ చేస్తున్నది. న్యాయాన్ని కాపాడవలసిన పోలీసు వ్యవస్థలోనే ఇలాంటి కుల వివక్షత ఉండడం వారిని అనునిత్యం అవమానిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తూ, విధులలో ఆటంకాలు చేస్తూ, చివరికి వారిని ఒంటరిగా పురి గొలి పిన అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరినీ కఠినంగా శిక్షించాలని పీక కిరణ్ డిమాండ్ చేశారు.

## మైనర్ లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

### సి ఐ సైదారావు




**ఖానాపూర్ జూలై 07 (జనంసాక్షి)**తల్లిదండ్రులు 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే కఠిన చర్యలు తప్పవని సి ఐ సైదారావు అన్నారు. మైనర్లు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతున్న కారణంగా రోడ్డు ప్రమాదాలే కాకుండా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడిన క్రమంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని అన్నారు. అలాగే తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రజలు పోలీసు వారితో సహకరించి ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సిఐ కోరారు.

## శ్రీకృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం



**నెరడిగొండ జులై7(జనంసాక్షి)** కీర్తి శ్రేష్ఠుడైన పితృదేవత ఆడే సకారాం స్మారకార్థంగా వారి కుమారుడు డాక్టర్ క్రాంతి కుమార్ ఆడే వారి శ్రీకృష్ణ హాస్పిటల్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున మండలంలోని బుగ్గారాం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి వైద్య శిబిరానికి సుమారు 6వందల మంది ప్రజలు పాల్గొనడం జరిగి ంది. వారికి వైద్య పరీక్షలు జరిపి ఉచిత మాత్రలు అందించి ఆరోగ్య పరిస్థితి పై అవగాహన కల్పించారు.ఉచిత వైద్య సేవలు అందించినందుకు గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఇట్టి వైద్య శిబిరంలో ఆసుపత్రి సిబ్బంది మేనేజర్ విజయ్ గణేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

### పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్

**వరంగల్ ఈస్ట్, జులై 07 (జనం సాక్షి)** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని, పోపారాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శివనగర్ లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో శివనగర్ కి చెందిన ఉపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణ నెక్కొండ మండలంలో విధులు నిర్వహించి పదవీ విర మణ పొందారు. సత్యనారాయణ శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆయన పదవీ విరమణ పురస్కరించుకొని పద్మ శాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీలో బుధారపు భాస్కర అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశాలి జిల్లా కమిటీ అధ్యక్షులు ఆడెపు రవీందర్, కోఆర్డినేటర్ వడ్నాల రవీందర్, అధ్యక్షులు గోరంటల రాజు హాజరై, శివనగర్ పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీ కార్యవర్గం తో కలిసి సత్యనారాయణ సంధ్యారాణి దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యావేత్తలు బుధారపు భాస్కర్, అడేపు శ్యాం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ప్రభుత్వ ఉపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణ తన 24 ఏళ్ల సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేశారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పద్మశాలి కమిటీ 34 డివిజన్ అధ్యక్షుడు కోడం ప్రతాప్, 35వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం రవి, సామాజికవేత్త మెరుగు అశోక్, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, శ్రీరామ్ రాజేష్, నామని రాజ్ కుమార్, సిరిపురం సాంబయ్య కందగట్ల రామారావు, డాక్టర్ బండి రమేష్, వలస రాజమల్లు, కుడికాల మనోహర్, వడ్డేపల్లి సతీష్ మాచర్ల కిషన్, దిడ్డ రమేష్, పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ కమిటీ, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బి సురేష్ అధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ జేండా ఆవిష్కరణ



**మహదేవపూర్ జూలై 7 (.జనంసాక్షి)** ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో మహదేవపూర్ అంబేద్కర్ భవన్ వద్ద ఆదివారం రోజు న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సంద`ర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బి సురేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి అలుపెరుగని పోరాటం చేస్తూ వృద్ధుడు వికలాంగులు వితంతుల కోసం ఎన్నో పోరాటాలు చేసి వారి జీవితాలకు వెలుగు నింపిన మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. మాదిగలకే కాకుండా సామాజిక వర్గాల కోసం మూడు దశాబ్దాలుగా ఉద్యమాన్ని మరియు జాతిని పతాక స్థాయికి తీసుకెళ్లిన గౌరవ మందకృష్ణ మాదిగ ను కొనియాడుతూ పుట్టిన రోజు కూడా జూలై 7న జరుపుకో వడంతోపాటు జండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు కేక్ కట్ చేస్తూ మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలతో కుల సంఘ నాయ కులతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మహాదేవపూర్ మాజీఎంపీపీ రాణిబాయి మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు. మహాదేవపూర్ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ ప్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ మండల నాయకులు తుడుం దెబ్బ మండల నాయకులు కాల్నేని రాములు బీసీ సంఘాల నాయకులు కారేంగుల బాబురావు .కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య సీనియర్ నాయకులు ధర్మయ్య లింగాల సమ్మయ్య ఆత్కూరి సారయ్య కొలుగురి రాజయ్య మోతే సాంబయ్య మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చింతకుంట్ల సదానందం టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు బెల్లంపల్లి ప్రవీణ్ కొలుగూరి శ్రీకాంత్ ఇనుగాళ ప్రవీణ్ కొలుగూరి సుమన్ లింగాల సాగర్. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

### మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకం ఆవిష్కరణ

**మల్హర్,జులై 07(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల లో మండలంలో పలు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల జెండా ఆవిష్కరణ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 60 సంవత్సరాల జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పిస్ ప్రధాన కార్యదర్శి, మలహర్రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.మాదిగ హక్కులే మానవ హక్కులు చెప్పులు కుట్టిన చేతులతోనే చరిత్రను తిరగరాస్తాం అని కేసారపు నరేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కపాక సమ్మయ్య,తాండ్ర మల్లేష్, కేసారపు చంద్రయ్య, మంతెన సమ్మయ్య, పులిగంటి నరసయ్య, పులిగంటి రాములు, బూడిద మల్లేష్,కేసారపు రాజయ్య, కొలుగూరు రాజేష్,నారమళ్ళ రాజయ్య,ఇందారపు భద్రయ్య,కేసారపు బాలయ్య,జంగం సుమన్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ముడతనపల్లి ప్రభాకర్, గాదనవేణి రాజయ్య,కోట నవీన్, తెలంగాణ ఉద్యమకారులు పోలోజు సత్యనారాయణ,బూడిద సతీష్, ముడతనపల్లి మల్లికార్జున్ ,ఎమ్మార్పీఎస్ మండల్ ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి తాండ్ర దినేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నారమల్ల నవీన్,ఖమ్మంపల్లి సందీప్ బూడిద సాగర్ ఎంఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు ఇందరపు సిద్ధు, ఇందారపు సమ్మయ్య, జంగం పోచయ్య, ఇందారపు సురేష్, ఇందారపు అరుణ్, ఇందారపు శశి,ఇందారపు శ్రీను,చరణ్, మోతే దీక్షిత్, గడ్డం శశి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



# ముల్కనూర్ లో ఎమ్మార్పీఎస్ 30వ అవిర్బావ దినోత్సవం వేడుకలు



**భీమదేవరపల్లిబీజులై07(జనం సాక్షి)** ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావన దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి ఎమ్మార్పీఎస్ జెండా విష్కరించారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ డేగల సారయ్య , దళిత బహుజన నాయకులు చెప్యాలా ప్రభాకర్, వారు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం, అసమానతలు రూపుమాపుటకై, ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం. ఆత్మగౌరం హక్కులకై పోరాడుతూనే 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అందులో భాగంగానే ముల్కనూర్ సుధాకర్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న ఈ సమాజంలో ఈరోజు ఈ సమాజంలో మాదిగ ప్రజలు కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే అది కేవలం మందకృష్ణ మాదిగ పుణ్యమే అని అన్నారు.ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాంగులకు,పెన్షన్లు పెంచుటకు మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిది.అదేవిధంగా గుండె జబ్బుల పిల్లలకై హైదరాబాదులో భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుండె జబ్బుల పిల్లల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్యశ్రీ పథకం వచ్చేందుకు మందకృష్ణ మాదిగ ఎనలేని కృషి చేశారు. ఈరోజు ఈ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు సేవలు వర్తిస్తున్నాయంటే అది కేవలం మందకృష్ణ మాది పుణ్యమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ టి కాలేజీ ప్రిన్సిపాల్ మొగిలి సార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ, అడ్వకేట్ మధుకర్, అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ మాదిగ, భీమదేరుపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నక్క సునీల్ మాదిగ, ఎంఎస్పి పార్టీ మండల అధ్యక్షులు నాయకులు పార్నందుల సురేష్ , పార్నందుల మహేందర్, ఐలపాక స్వామి ,వర్కిల్లా కిషోర్ కుమార్, మాట్ల వెంకట్, మాజీ సర్పంచ్ సాతురి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు పాల్పడుతూ దౌర్జన్యాలు చేస్తూ అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**చెన్నూర్, జులై ,7(జనం సాక్షి)** మండలంలోని సోమనపల్లి గ్రామంలో భూ కబ్జాలకు పాల్ప డుతూ దౌర్జన్యాలు చేస్తూ ఎస్సీ లను బెదిరింపులకు గురి చేస్తున్న భీముని శ్రీనివాస్ గౌడ్, తోకల మధునయ్య, తోకల మల్లేష్ లపై చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా సోమనపల్లి గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది. ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో దాదాపు 100 మంది సోమనపల్లి గ్రామానికి చెందిన ఎస్సి కులస్తులు తాము కూలి నాలి చేసుకొని అప్పు సప్పు కుటుంబానికి పదివేల చొప్పున తీసుకువచ్చి చదును చేసుకున్నా 1267 ,306 సర్వే నంబర్ లోని భూమిని భీముని కబ్జా చేసుకున్నారని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ బెదిరిస్తున్నారని ఈ విషయమై అధికారులకు విన్నవించిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే గడ్డం జిల్లా కలెక్టర్ స్పందించి వారిపై చర్యలు తీసుకొని నిరుపేద ఎస్సీలకు భూమిని పంచేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బలరాం జాదవ్



**నేరడిగొండ జూలై7(జనంసాక్షి)** మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన జంగంపల్లి రమేష్ సోదరుని కుమారుడు జంగంపల్లి ప్రవీణ్(18) చనిపోయారనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం రోజున బాధితుల ఇంటికి వెళ్లి ప్రవీణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# శ్రీనివాస్ కు 50 వేలు ఆర్థిక సహాయం



**లింగాల గణపురం , జులై 07 , ( జనం సాక్షి ) :** లింగాల గణపురం మండలంలోని నవాబుపేట లో గలజడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-03 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పటేల్ గూడెం గ్రామానికి చెందిన డి శ్రీనివాస్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నవాబు పేట, వడిచెర్ల, పటేల్ గూడెం గ్రామాల బాల్యమిత్రులు అందరూ కలిసి 50 వేల రూపాయలు సేకరించి నగదు ను హైదరాబాదులోని తన నివాసంలో ఉన్నటువంటి శ్రీనివాస్ కు తమ గురువు ప్రకాష్ ద్వారా 50 వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అమృతం రాములు, ఉపేందర్, కుమార్, మహేష్,భాగ్యలక్ష్మి, కె వరలక్ష్మి, వరలక్ష్మి (సునీత), సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బచ్చన్నపేట జులై 7 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అల్వాల రాజు అధ్యక్షతన వహించి జండా ఎగరవేశారు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ దండోరా సంఘం అని అన్నారు ఈ 30 సంవత్సరాల ఉద్యమ ప్రయాణంలో సమాజానికి అవసరమైనటువంటి ఆరోగ్య శ్రీ. వృద్ధుల వితంతుల వికలాంగుల పెన్షన్ సాధన.తెల్ల రేషన్ కార్డ్ బియ్యం పెంపు ఉద్యోగాలలో ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్గీకరణ సాధించి మాదిగ మాదిగ ఉపకులాలకు 25వేల ఉద్యోగాలు మహిళల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఎస్సీ ఎస్టీ అట్రాస్టీ చట్టాన్ని కాపాడడం అనేక సమాజానికి అవసరమై నటువంటి కార్యక్రమాలను ఎమ్మార్పీ ఎస్ చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా సమాజానికి సంక్షేమ పథకాలు అందించిన టువంటి ఏకైక సంఘం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అని మందకృష్ణ మాది నిజాయితీ నిబద్ధత అకుంఠమైనటువంటి పోరాట ఫలితమే ఈ 30 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి సీనియర్ నాయకులు నర్సింగరావు మాదిగ, ఎమ్మెస్పీ మండల ఇన్చార్జ్ పాకాల కుమ్మర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుడుం రాజ్ కుమార్ మాదిగ, పైసా ప్రసాద్ మాదిగ, చిల్లపురం శ్రీకాంత్ మాదిగ, కర్రె నవీన్ మాదిగ, కర్రే సిద్ధులు స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# మెగా వైద్య శిబిరం



**మంగపేట జూలై 07(జనంసాక్షి)** మండలంలోని రాజుపేట కేంద్రం నందు ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క పుట్టినరోజు సందర్భంగా మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ వైద్య శిబిరం హనుమకొండలోని ప్రముఖ కార్డియాలాజీ కేర్ సెంటర్ వైద్యులు వైశాలి బృందం ఆధ్వర్యంలో సుమారుగా 250 మందికి కొలెస్ట్రాల్,ఈసిజి వంటి పరీక్షలను చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లిపల్లి శివప్రసాద్, మహమ్మద్ ఇస్సార్ ఖాన్, కర్రీ నాగేంద్రబాబు,తుమ్మల ముఖర్జీ, చందర్లపాటి శ్రీను, గంగెర్ల రాజారత్నం,పళ్ళికొండ యాదగిరి,మురుకుట్ల నరేందర్,చెట్టుపల్లి స్నేహ కుమార్,ఫయాజ్,పళ్ళికొండ శ్రీవర్మ,కర్రీ వెంకటేష్,ధగని జగదీశ్,జంగం ఆదిత్య, మనసా,చరిష్మా,గోగులముడి రాజు, చందు,రిజ్వాన్, గంగెర్ల సిద్దు,కాలీద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

## రైతుల కోసం నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాంగ్రెస్ నాయకులు మాలోత్ కిషన్‌లాల్ రాజ్ పుత్ నాయక్





**డోర్నకల్/కురవి,జులై 7 (జనంసాక్షి)** రైతులకు వెన్నంటూ నేనున్నానంటూ రైతు సమస్యలను పరిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ నాయక్.మహబూబాబాద్ జిల్లా కురవి మండలం హరిదాస్ తండా గ్రామంలో రైతులు ఓవర్ లోడ్ తో విద్యుత్ సమస్యలతో బాధపడుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి గ్రామంలోని 35 బావులకు సరిపడా విద్యుత్ ట్రాన్సార్మర్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం రైతులతో కలిసి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా రైతునే రాజు చేయాలని ఉద్దేశంతో ఆగస్టు నెలలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేయబోతుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతులకు చేయూతనిస్తూ అండగా నిలిచిన మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోత్ భద్రు నాయక్, సోను రాజ్ పుత్, బానోత్ రవి, బానోతు లాల్ సింగ్, బంధం కొమ్ము తండా, హరిదాస్ తండా, మదివంచ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.